# 77138 అన్నపూర్ణ

"చెల్లీ! చెల్లీ!"

గట్టిగా విని[illegible] లోపల వంట పూర్తిచేసి, భర్తకు కారియర్‌లో భోజనం పంపబోతున్న అన్నపూర్ణ గబగబా ఇంట్లోనుంచి వచ్చింది కొంగుతో చేతులు తుడుచుకుంటూ.

"త్వరగా ఇల్లు తాళం వేసి కదలవమ్మా!" ఆదుర్దా గొంతులో గంతులేస్తుండగా అన్నాడు గోపి.

"ఏమయిందండీ, అన్నయ్యగారూ? ఏమయింది?" అన్నపూర్ణకేదో అపశకునం తోచింది.

"అంతా తర్వాత చెప్తానమ్మా! ముందు తాళంవేసి బయల్దేరు!" క్షణం ఆలస్యాన్ని భరించలేని తొందర ఆ గొంతులో.

ఏదో ఆపదను శంకించిన అన్నపూర్ణ త్వరగా లోపలికి వెళ్ళి ఏడుకొండల వాడికి మనసార నమస్కరించి, బయటకు వచ్చి, ఇంటికి తాళం వేసి, గబగబా వచ్చి అప్పటికే నిరీక్షిస్తున్న టాక్సీలో కూర్చుంది— పమిట బుజం చుట్టూ లాక్కుంటూ.

టాక్సీ బారక్‌పూర్ ట్రంకు రోడ్డుమీద దూసుకు పోయింది.

దారిలో గోపి అసలు సంగతి వివరించేడు.

ఆరోజు ఫాక్టరీలో పనిచేస్తుంటే మధుసూదనరావు— అన్నపూర్ణ భర్త— ప్రమాదంలో ఇరుక్కున్నాడు. ఉదయమే పనిలోకి వెళ్ళిన మధుసూదనం మామూలుగా యంత్రాలు అన్నీ సరిగా ఉన్నవో లేవో పరీక్షించడానికి బయలుదేరేడు. నాలుగవ నంబరు జూట్ మెషీన్ గేర్ బాక్సులో ఏదో కటకట శబ్దం వినిపిస్తే, విప్పదీసి పరీక్షిస్తున్నాడు మధుసూదనం. అదే సమయంలో, మధుసూదనం అక్కడున్నాడని తెలీక, ఎవరో మెషీన్ స్టార్టు చేసేరు. అంతే! మరుక్షణం మధుసూదనం ఆర్తనాదం వినిపించింది! అందరూ పరిగెత్తేసరికి కాలు కదులుతున్న మెషీన్‌లోకి పోతుంటే బాధతో గిల గిల్లాడుతున్న మధుసూదనం! ఎవరో అదృష్టంకొద్దీ ఎమర్జెన్సీ స్విచ్ ఆఫ్ చేసేరు. లాగితే కాలు రాదు. మధుసూదనం అల్లాడుతున్నాడు. మెషీన్ వెనక్కుతిప్పి మధుసూదనం గొంతు తెగిన పక్షిలా అల్లాడుతూంటే, కాలు బయటకు వచ్చేక మెషీన్ ఆపుచేసి, రక్తపు వెల్లువ లోంచి అతన్ని బయటకు లాగి, అంబులెన్సులో ఆస్పత్రికి పంపేరు.

* * *

టాక్సీ హాస్పిటల్ చేరాక తడబడే అడుగులతో, విలపించుతున్న గుండెలు అరచేత పట్టుకొని, అన్నపూర్ణ లోపలికి అడుగు పెట్టింది గోపి వెనకాల. ఎమర్జెన్సీ రూము గుమ్మంపైన ఎర్రబల్బు వెలుగుతూంది. అన్న పూర్ణ అక్కడే ఉన్న కుర్చీల్లో ఒకదానిలో కూలబడింది. ఎదుట వెలుగుతూన్న ఎర్రబల్బు ఆమె కంటికి కాటికాపరి చేతికొరివి లాగా కనిపించింది. భీతితో గట్టిగా కళ్ళుమూసు కొని, మనసులో ఏడుకొండలవాడిని మరొకసారి స్మరించింది. 'వెంకటరమణా! నా పసుపు కుంకుమలు నిలుపు, తండ్రీ! నా ఈ జీవితంలో నిన్నింతకన్నా మరేం కోరను. నా జన్మ కాభాగ్యం ప్రసాదించు!' అంటూ, కుడిచేత్తో తాళిబొట్టు కళ్ళకద్దుకొని అన్నపూర్ణ చేసిన ప్రార్థన— వేటగాడు తన మగపక్షిని కొట్టగా గిలగిల్లాడుతూన్న మగపిట్టను చూసి ఆడకపుజు పిట్ట చేసిన ఆర్తనాదం లాంటిది.






ఆమె ఆరోగ్యం కోరి అమ్మ చెప్పిన మాటలో ఎంత అనుభవం వుందీ! ఎందు కంటే కడుపులో బిడ్డ తల్లి నుంచే తన పోషకాహారాన్ని తీసు కుంటుంది. తల్లికీ, బిడ్డకీ కావలసిన అత్యవసర పదార్థాలు నిత్యమూ తినే తిండిలో లభించక పోవచ్చు. అందుకనే రోజూ ఒక్కొ ప్రీనేటల్ కేప్స్యూల్ వేసు కోడం చాలా మంచిది.

ప్రీనేటల్ కేప్స్యూల్ సుగుణాలేవిటో డాక్టర్లందరికీ తెలుసు. ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ సరైన పాళ్లలో కలిపి, తల్లికీ, బిడ్డకీ కావలసిన ఈ పోషకాహారాన్ని లెదర్లీ కంపెనీ ప్రత్యేకంగా తయారు చేసింది.

ఒక్క ప్రీనేటల్ కేప్స్యూల్ వేసు కుంటే చాలు. నిత్యమూ అవసరమైన పోషక పదార్థాలు లభిస్తాయి...వెల 15 పైసలు మాత్రమే.

*ప్రతి ప్రీనేటల్ కేప్స్యూల్ లోనూ బిడ్డ ఆరోగ్యానికీ, తల్లి క్షేమానికీ చాలా అవసరమైన ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ వుంటా యని గుర్తుంచుకోండి. వీటివల్ల శరీరానికీ ఎముకలకీ, రక్తనాళాలకీ ఎంతో మేలు కలుగుతుంది; రోగ నిరోధక శక్తి కలుగుతుంది.*


ప్రసవానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తను గురించి తగిన సలహాలిచ్చే ఉచిత కరపత్రం ప్రతి కావాలంటే సయానమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 195, హైదరాబాద్-1 కి వ్రాసిగాని, మీ మందుల షాపులో గాని తీసుకోవచ్చు.

శుభస్య శీఘ్రం! ఇవాళ్టి నుంచే

**ప్రీనేటల్**

కేప్స్యూల్

వేసుకోడం ఆరంభించండి. రోజుకు ఒక్కటి చాలు.




Lederle లెదర్లీ డివిజన్. సయానమిడ్ ఇండియా లిమిటెడ్

CMCR13 TEL

**లోకాతీతమైన శక్తి ఉన్నదా లేదా అన్న ప్రశ్నకు సమాధానం లభించడం సాధ్యం కాదు. ఇదివస్తుత: హేతు వాదానికి, తర్కా- ... అతీతమైన నమ్మికపై ఆధారపడిన విషయం. ఈ నమ్మికకు ఉన్న ప్రభావం ... నంతం.**

---

ఎర్ర బల్బు వెలుగుతూనే ఉంది ఇంకా.

అన్నపూర్ణకు క్షణం ఒక యుగంగా గడుస్తోంది. క్షణక్షణానికి తన పసుపు కుంకుమలు కొద్దికొద్దిగా చెరిగిపోతున్నట్లు, కాళ్ళకింద నేల కదలబారుతున్నట్లు అనిపిస్తోంది. ప్రతిక్షణమూ వధ్యశాలలో మేకపిల్లకు కసాయివాడు కత్తినూరే క్షణాల్లాగా భయంకరంగా గడుస్తోంది.

గోపి నిర్విరామంగా కిటికీ దగ్గర నించొని సిగరెట్లు ఒకదాని తర్వాత ఒకటి తగలేస్తున్నాడు. అతనికి కడుపులో దేవినట్లుంది. ప్రియమిత్రుడు ప్రమాదంలో ఇరుక్కొని మృత్యుగహ్వరంలోపోరాడుతూంటే ఆక్షణాలు దుర్భరం. ఏమీతోచదు. గుండెలు కదిలించే నిశ్శబ్దం. అనుక్షణమూ ఏదో జరగబోతున్నట్లుంటుంది. ఏమీ లేదు. భరించలేక ఏదో చెయ్యాలనిపిస్తుంది. కాని, చేసేందుకేమీ ఉండదు, నిరీక్షణ మినహా.

ఆవేదనతో అటూ యిటూ తిరుగుతూ, సిగరెట్టు కాలీకాలకుండానే విసిరి నేలకు కొట్టి మరొకటి వెలిగిస్తున్నాడు. మగవాడు కనుక లోపల అగ్నిపర్వతాలు బద్దలవుతున్నా బయటకు ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాడు. తిరుగుతున్నవాడు ఆగి, సిగరెట్ పారేసి మరొకటి వెలిగిస్తూ తలెత్తి అన్నపూర్ణవైపు చూసేడు.

నిండుగా పమిట కప్పుకొని, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు జీవికకు నిదర్శనంగా గుండెల్ని కదిలిస్తూంటే, ఏ కదలికా లేకుండా కళ్ళు మూసుకుని యోగినిలా నిశ్చలంగా కూర్చొని ఉన్న అన్నపూర్ణను చూసి ఆశ్చర్యపోయేడు గోపి. అతనికి అన్నపూర్ణ నిర్భయ నిశ్చలత కొత్తేమీ కాదు. కాని అవతల భర్త ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఈమెకు ఇదెక్కడి నిశ్చలత? ఏ తల్లి ఉగ్గుపెట్టినదీ చెక్కుచెదరని గాంభీర్యం? ఏ వంశ పారంపర్య వారసత్వం ఈ ఉక్కు గుండె?

ఆలోచనల సుడిగాలిలో గోపి అన్నపూర్ణ వివాహం ... రికి కొట్టుకు పోయేడు.

• • •

... చదివే రోజుల్లో—

... అంటే కాలేజిలో ఎరగని వాళ్ళు లేరు. ... పూర్ణ అంటేనే ఉలిక్కిపడేవాళ్ళు మగపిల్లలు. ... ఎవరైనా దారిలోనో మరెక్కడో ... తమను ఇలా అన్నాడనో చేశాడనో చెప్పుకుంటూ ... "అసలు మీకు బుర్రలుంటే ఇలా ఎవరైనా ఎందుకు ... కర్షిస్తా"రనేది. అంతేకాదు. అన్నపూర్ణ కాలేజికి వచ్చే వేళకు మగధీరులు కొందరు మరొకదారిని నడిచేవారంటే అతిశయోక్తి కాదు. కాలేజి డిబేట్స్‌లో అన్నపూర్ణదే పైచెయ్యి. స్త్రీ స్వాతంత్ర్యం, సమాన హక్కులనుగూర్చి మాట్లాడుతూ, "స్త్రీకి స్వాతంత్ర్యం అవసరమే గాని, సంపూర్ణ స్వాతంత్ర్యం ఇస్తే ఎలా ఉపయోగించుకోవాలో తెలీక ... కమకపడిపోతుం"దని ముగించినప్పుడు అందరూ ఆశ్చర్యాతిరేకంలో వ్యతిరేకంగా ఓటు వెయ్యలేకపోయేరు.

ఆమెకూ మిగత ఆడపిల్లలకూ అదే భేదం. ఏ విషయమైనా ఆడ మగ అనే పక్షపాతంతోకాక నిష్పక్షపాతంగా ఆలోచించేది. అందుచేతనే తనంటే అంత భయపడి పక్కకు తప్పుకునే మగ పిల్లలుకూడా తననే కాలేజి యూనియన్ ప్రెసిడెంటుగాఎన్నుకున్నారు. ప్రిన్సిపాలు అన్నపూర్ణను కూతురు కన్నా వాత్సల్యంగా చూసుకునేవాడు. ఇటువంటి స్త్రీలు మరికొందరు ఉంటే దేశ మేనాడో బాగుపడి ఉండేదని ఆయన అభిప్రాయం.

ఒకనాడు కాలేజిలో సాయంత్రం అందరూ ఇళ్ళకు వెళ్ళబోయే సమయంలో కెమిస్ట్రీ లాబ్‌నుంచి చిన్న మూలుగులు వినిపించేయి. అందరూ అటు వెళ్ళి చూసేరు.

"ఇడియట్! బ్రూట్! స్టుపిడ్! రాస్కెల్! చదువు చెప్పడానికొచ్చావా? రాసక్రీడలు ఆడటానికా? మనిషి జన్మ ఎత్తగానే సరా? ఒంటరిగా ఉన్నాను గదా అని చెయ్యి పట్టుకుంటావా? బుద్ధి ఉండక్కర్లే? ఇదేం కాలేజి అనుకున్నావా లేక సాని వీధి అనుకున్నావా?" అంటూ కాళిక లాగా రౌద్రాకారంతో హైహీల్ షూతో ఫటఫటా కొడుతూంది అన్నపూర్ణ, కొత్తగా వచ్చిన కెమిస్ట్రీ డిమాన్‌స్ట్రేటరును. అతను కిక్కురుమనకుండా ఆ దెబ్బలు తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. ... దొంగలాగా. అన్నపూర్ణ వదలకుండా కొడుతూంది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా గుమిగూడేసరికి ఈలోకంలోకి వచ్చిన అన్నపూర్ణ, "బతికి పొయ్యావ్ ఫో! మళ్ళీ ఈ జన్మలో ఇలా చెయ్యకు' అంటూ అతని నోటి రక్తంతో ఎర్రబడ్డ హైహీల్‌షూ విసిరి నేలకొట్టి చరచరా వెళ్ళిపోయింది.

డిమాన్‌స్ట్రేటరు తన పాతాళలోకం వెతుక్కుంది.

ఆ తర్వాత విశేషాలు తప్పవే. ఉపాధ్యాయుడుగారు డిస్మిస్ అయ్యేరు. ఊరంతా ఈ విశేషంతో భాస్వరంలా గుప్పుమంది. ఆడపిల్లల తల్లిదండ్రులంతా సంతోషంతో తలలు ఆడించేరు. "బాగా జరిగింది శాస్త్రి ఉపాధ్యాయుడుగారికి. ముందుముందు అంతా జాగ్రత్త పడతారు" అన్నారు.


ఈ విషయం తెలిసిన రమణయ్య గారికి—అన్నపూర్ణ తండ్రి—కూతురు పెళ్ళిని గూర్చిన ఆదుర్దా ఎక్కువైంది, ఇలా అల్లరల్లరిగా జరిగితే కూతురు పెళ్ళి ఎలా అవుతుందా అని. ఆయన ఊళ్ళో పలుకుబడిగల అధికారి. ఇంకా పెళ్ళి కావలసిన ఆడపిల్లలు ఉన్నారు. డబ్బుకు కొరత లేకున్నా ప్రతిష్ఠ భంగమైతే కుమార్తెకు వివాహం ఎంత క్లిష్టమో ఆలోచించిన రమణయ్యగారు కూతురు పెళ్ళి తలపెట్టేరు.

ఇది గమనించిన అన్నపూర్ణ—

"నాకు ఇప్పుడే పెళ్ళి చేసుకోడం ఇష్టం లేదు, నాన్నా!" అన్నది ఉన్నట్టుండి ఒకనాడు ... త్తుగా!


---

**గర ... ాడి రాధాకృష్ణమూర్తి**

కిసాన్
లాంతరు
ఈ రకపువాటిలో ఉత్తమమైనది
అన్ని పెద్ద స్టోర్లలోను లభిస్తుంది
గౌర్ మోహన్ దాస్ & కం.,
233, పాత చైనాబజార్ వీధి కలకత్తా-1.
ఫోన్: 22-6580.

ఛాంపియన్
బనియన్లు



CHAMPION
(REGD)
BANIANS

CHAMPION KNITTING COMPANY,
KALLAMPALAYAM ROAD
TIRUPUR.




# అన్నపూర్ణ

కూతురు పద్ధతులు తెలిసి ఉన్నా ఈ షాక్ నుంచి తేరుకోడానికి కొన్ని క్షణాలు అవసరమయ్యాయి ఆ తండ్రికి.

"ఎలా?" అన్నారాయన కొంచెం తేరుకున్నాక.

"ఎవరో ముక్కూ ముఖమూ తెలీని వాళ్ళని చేసుకోడం నాకు నచ్చదు. నాకు నచ్చినవాడినేచేసుకుంటాను." తొణక్కుండా సమాధానమిచ్చింది.

"అలాగే. దానికేం? ఎవర్నో తెచ్చి, 'ఇతన్ని చేసుకో' అని నిన్ను బలవంతం చెయ్యడం లేదు గదమ్మా! వచ్చిన వాళ్ళందరిలోకి నీకు నచ్చిన వాడినే చేసుకో." రమణయ్యగారు తన వ్యవహార పరిజ్ఞానం ఉపయోగిస్తూ చిరునవ్వు నవ్వే ప్రయత్నం చేశారు.

"మీకా శ్రమ అక్కర్లేదు, నాన్నగారూ. నా వరుణ్ణి నేనేనాడో ఎన్నుకున్నా." అన్నపూర్ణ నిశ్చలంగా ఇచ్చిన ఈ జవాబు రమణయ్యగారి పాలిటి ఆటంబాంబు అయింది.

"ఎవరతను?" అన్నారాయన నుదుటి చెమట తుడుచుకుంటూ.

"మధుసూదనరావ్." సిగ్గుపడకుండా సూటిగ జవాబిచ్చింది.

"ఆ దౌర్భాగ్యుడా!" ఆయనకు ఆయాసం వచ్చినంత పనైంది.

"బుద్ధిలో కాదు, నాన్నా!" అన్నపూర్ణ సమాధానం.

మధుసూదనం రమణయ్య గారి కెరుకే. కాలేజి యూనియన్ సెక్రటరీ. ఫైనల్ ఇయర్. నాటకాలూ అవీ వేస్తూంటాడు. వీటన్నిటికన్నా ఆయనకు తెలిసిన ముఖ్య విషయం— మధుసూదనానికి చిల్లిగవ్వంత ఆస్తి కూడా నాస్తి అని.

"ఆ నాటకాలరాయుడితోనా! నే బతికుంటే ఈ పెళ్ళి కొప్పుకోను." రమణయ్యగారు మాట అన్నారంటే జరిగి తీరవలసినదేనని ఎరిగినవారి అభిప్రాయం.

"నే బతికుండగా అతన్ని తప్ప పెళ్ళిచేసుకోను." కూతురు తలుచుకుంటే తాతలు దిగివచ్చినా దానికి తిరుగులేదని ఆ తండ్రికి తెలుసు.

రమణయ్యగారు మండిపొయ్యారు. ఆయన ఆగ్రహం కట్టలు తెంచుకు పొంగింది. ఆ ఆవేశంలో ఆయన పూర్ణను ఇంటినుంచి బయటకు నడవమన్నారు. పూర్ణ నిర్వికారంగా సూట్‌కేస్ తీసుకుని మధుసూదనం ఇంటికి నడిచింది.

ఊళ్లో పెళ్ళి అయింది మళ్లీ.

మధుసూదనం బాధపడలేదు. అన్నపూర్ణ లెక్క చెయ్యలేదు. ఆ హైడ్రోజన్ సల్ఫైడు వాతావరణంలో ముక్కుమూసుకుని చదువు పూర్తిచేసి బయట పడ్డారిద్దరూ. తర్వాత తిరుపతిలో వివాహం చేసుకుని, మధుసూదనానికి ఉద్యోగం అయ్యాక ఇక్కడికి వచ్చేరిద్దరూ.

తను ప్రేమించిన వ్యక్తికోసం ఇల్లూ, ఆస్తీ, బంధువులూ, ఆఖరికి తండ్రీ అందరినీ విడిచి ఏకాకినిగా నిలిచిన పూర్ణ!

● ● ● ●

ఎర్రబల్బు ఆరిపోయింది.

గది తలుపులు తీసుకుని యూరపియన్ స్పెషలిస్టు

లందరికీ పాఠాలు నేర్పి వచ్చిన ఎక్స్పర్ట్ సర్జన్ డాక్టర్ రావ్ వచ్చేడు. ఆ శబ్దానికి సమాధి భంగం అయిన అన్నపూర్ణ గబగబా ఎమర్జెన్సీ రూమ్‌లోకి నడిచింది. సిగరెట్ విసిరి నేలకొట్టి గోపి అనుసరించేడు.

లోపల మధుసూదనం స్పృహలేకుండా పడి ఉన్నాడు. కాలు హెవీ బాండేజిలో ఉంది. బాండేజి అంతా రక్తమయం. ఆ రక్తం చూసేసరికి అన్నపూర్ణ తన మెడకు ఎవరో ఉరితాడు బిగించుతున్నట్లు బాధపడింది. అంతా కళ్ళముందు గిరగిర తిరగసాగింది. పెల్లుబికి వస్తున్న అశ్రుజలాలకు సభ్యతను ఆనకట్ట వేసి, చెంగు నోట్లో కుక్కుకొని మధుసూదనం తల నిమురుతూ కూర్చుంది అన్నపూర్ణ ఎటో చూస్తూ.

ఇద్దరి వెనుకా లోపలికి వచ్చిన డాక్టర్ రావ్ కిదంతా ఆశ్చర్యంగా ఉంది. ఎవరికైనా సరే పావలా కాసంత దెబ్బ తగిలితే బంధుమిత్ర పరివార సమేతంగా వచ్చి భోరున ఏడుస్తూ డాక్టర్ కాళ్ళావేళ్ళాబడే కుటుంబాలను చూడడానికలవాటు పడ్డ డాక్టర్‌కు అన్నపూర్ణ నిబ్బరంచూస్తే ఎక్కడో డిస్నీలాండులోలా ఉంది. నిర్నిమేషంగా, ఏదో శూన్యంలోకి చూస్తూ ప్రతిమలా కూర్చొనున్న అన్నపూర్ణను చూస్తే ఆమె మనస్సును చదవడం అంతు దొరకని సమస్య అయింది గోపికి, అతని వెనకాలే నించొనున్న డాక్టర్ రావ్‌కీనూ.

"ఎలా ఉంది, డాక్టర్?" నిశ్శబ్దాన్ని చీల్చే ఆదుర్దాతో ప్రశ్నించేడు గోపి.

డాక్టర్ రావ్ కళ్ళు అన్నపూర్ణవైపు తిరిగేయి సాభిప్రాయంగా.

'ఫర్వాలే'దన్నట్లు గోపి సూచించాడు.

"కాలు పాదం దగ్గిరి నుంచి చీలమండ పైదాకా బాగా దెబ్బతిన్నది. ఎముకలు రెండు మూడుచోట్ల బాగా నలిగిపోయేయి. చాలా రక్తం...."

"ఆ...."

"ఐ యాం సారీ. కాలు ఆంప్యూట్ చెయ్యాలి వస్తుంది."

"ఆ ...." అదిరిపడ్డాడు గోపి

నిర్విణ్ణురాలయింది అన్నపూర్ణ.

"ఎక్స్‌క్యూజ్ మి. ఇంతకుమించి మరో మార్గం లేదు. అతని ప్రాణాన్ని రక్షించడానికదొక్కటేమార్గం." డాక్టర్ రావ్ దృఢంగా అన్నాడు.

"నో!" అన్నపూర్ణ అరుపుకు అదిరిపడ్డారు గోపి, డాక్టర్ రావ్ ఇద్దరూ. బోయవాడి దెబ్బతిన్న లేడి అరుపులాగుంది ఆ కేక.

రెండు మస్తిష్కాలూ భావశూన్యా లయ్యేయి కొన్ని క్షణాలు.

"ఏమిటమ్మా నువ్వనేది?" వయసుతో అనుభవం రంగరించిన డాక్టర్ రావ్ ముందు తెప్పరిల్లేడు.

"వీల్లేదు, డాక్టర్! వీల్లేదు!"


"ఏమిటమ్మా ఇది?" ఇరవై ఏళ్ల అన్నపూర్ణ పసిపాపలా కనిపించింది 50 సంవత్సరాల సర్జన్‌కు. "ఇది చాలా అపాయం, తల్లీ! ప్రాణాలతో చెలగాటం తగదు. అతను జీవించాలంటే ఇదొక్కటే మార్గం. లేకపోతే......"

"షటప్!" పిడుగుపాటుకు అప్రతిభుడయ్యేడు డాక్టర్.

"ఏమిటి, చెల్లెమ్మా, నువ్వు మాట్లాడేది? ఆంప్యూట్ చెయ్యకపోతే......"


నేడే ఓ 'ఎవరెడి' టార్చిని కొనండి - అది మీకు శ్రీరామరక్ష

ఎవరెడి బ్యాటరి 75వ సంవత్సరం 1890-1965




★ తక్కిన టార్చి లేవీకూడా వీటిలా పనిచేసి ఎక్కువకాలం మన్నవు.

★ అతుకులేనిదృఢమైనవీటిగొట్టాలు అల్యూమినియంతో చేయబడినందున త్రుప్పు పట్టనే పట్టవు.

★ 'ఎవరెడి' టార్చిలకు నమ్మకంగా బాగా పనిచేసే 'ఎవరెడి' స్విచ్‌లు. ప్రత్యేకమైన రిఫ్లక్టర్లు అమర్చబడివున్నందున కాంతికిరణాలు సూటిగా, దట్టంగా పడతాయి.

★ మీకు నచ్చిన 'ఎవరెడి' టార్చిని నేడే కొనుక్కోండి!


ఎవరెడి టైప్ నం॥ 3592 రూ॥ 3.00 మాత్రమే
935 నం॥ బ్యాటరీలు ఒక్కొక్కటి 50 పైసలు మాత్రమే. పన్నులు అదనం.

ఎవరెడి
టార్చిలు • బ్యాటరీలు
బల్బులు • మ్యాంటిల్సు

UNION CARBIDE యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్

డిస్ట్రిబ్యూటర్లు:
బెజవాడ వెంకన్న అండ్ సన్స్,
మెయిన్ రోడ్డు, రాజమండ్రి-1.

JWTUC-5




# అమృతాంజనం

## పైనేరాసి త్వరగా గుణాన్ని పొందండి

అమృతాంజన్ బాధా నివారిణి నిరపాయకరంగా శీఘ్రంగా గుండె జలుబుకి సాధారణ జలుబులకు అమోఘంగా గుణాన్ని కల్గించడానికి 10 రకాల ఔషధాలు చేరిన మందు. కండనొప్పులకు, తలనొప్పికి, బెణుకులకు కూడా అమృతాంజన్ అమోఘంగా పనిచేస్తుంది. కొంచెం కొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది మీ కుటుంబానికంతా. అవసరానికెప్పుడూ అందుబాటుగా అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిని పొందిన నమ్మకమైన గృహ ఔషధం.




అమృతాంజన్ నొప్పుల జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

"అన్నయ్యగారూ, నాకు తెలుసు. కాని ఆయన కాలు ఆంప్యూటేట్ చెయ్యడానికి వీల్లేదు. నా జీవితంలో ఆ దుర్దశ భరించలేను. అదే జరిగితే నేను జీవించ లేను."

"అది కాదమ్మా!"

"ఏదీ కాదు, అన్నయ్యగారూ! నా పసుపు కుంకుమలమీద నాకు విశ్వాసం ఉంది. భగవంతుడిలో నమ్మకం ఉంది. ఈ రెండూ తప్పితే—ఇక అన్నపూర్ణకూడా ఉండదు."

"చెల్లెమ్మా! నువ్వు ఉచితానుచితాలు ఆలోచించ కుండా మొండిపట్టు పడుతున్నావు. అవతల అతను ప్రాణాపాయ స్థితిలో ఉంటే నువ్విలాంటి రిస్క్....."

"అవునన్నయ్యా! నాకు జీవితంలో మిగిలింది ఆయనొక్కరే. ఆ అవిటిబతుకు నే చూడలేను."

"అల్లా అని....."

"అలా అని ఏమైనా జరిగితే ఈ అన్నపూర్ణ బతుకే నిరర్థకం. ఎవరికీ గాని ఈ జీవితం ఎందు కన్నయ్యగారూ! నేనాయన్ని వివాహం చేసుకున్నప్పుడే నాకు ఆయన తప్ప మరో దిక్కు లేదని తెలుసు. ఇక ఇప్పుడాయన జీవితాంతమూ అవిటికాలితో..... అబ్బ! నే సహించలేను." అన్నపూర్ణ నేత్రాలు అశ్రుపూరితాలయ్యేయి.

డాక్టరూ, గోపీ అర్థంకాక తెల్లబోయేరు.

"తన ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించిన మధు ప్రాణాపాయంలో ఉంటే......"

"అవునన్నయ్యా! నా ప్రాణమే కుంటిదయితే నేను ఇక బతకడమెందుకు?" గోపి ఆలోచనలు గ్రహించినట్లు అంది అన్నపూర్ణ.

"డాక్టర్....." ఏం చెయ్యడమన్నట్లు ప్రశ్నార్థకంగా చూసేడు గోపి.

"నేను చెప్తానన్నయ్యా! డాక్టర్, నా ప్రార్థన ఆలకించి, మీ సర్వశక్తులూ వినియోగించి ఆయన కాలు ఆపరేట్ చెయ్యండి. ఆ తర్వాత—పైన పరమాత్ముడున్నాడు; నా నుదుటి వ్రాతుంది."

ఈ గుండెధైర్యం, ఆత్మనిశ్వాసం, అచంచలమైన ఆస్తికత్వం గమనించిన డాక్టర్ దేహంలో రక్తం లావా అయింది ఆవేశంతో. "అలాగే నమ్మా! నా అనుభవమంతా ధారపోసి నా శాయశక్తులా కృషి చేస్తాను." బరువుగా నిశ్వాసం వదులుతూ అన్నాడు ఆయన అన్నపూర్ణ తల నిమురుతూ.

"థాంక్యూ, డాక్టర్!" అన్నపూర్ణ ఆయన పాదాలు స్పృశించింది. "థాంక్యూ వెరీమచ్!!"

"కాని— నేనేమీ హామీ ఇవ్వలేను, తల్లీ!" హృదిలో మెదిలిన కర్తవ్యం డాక్టర్ నోట అనిపించింది.

అన్నపూర్ణ మనస్సులోనే ఆయనకు వందన సహస్రం అర్పించింది.

• • •

తెల్లవారుతూండగా మధుసూదనానికి తెలివి వచ్చింది. కళ్ళు తెరవగానే ఎదురుగా కుర్చీలో కొద్దిగా రేగిన జుత్తు, నిద్రలేక పీక్కుపోయిన కళ్ళతో అన్నపూర్ణ. మధుసూదనం కళ్ళు తెరవగానే అప్పటిదాకా చైతన్యం లేకుండా శూన్యంగా ఉన్న అన్నపూర్ణ నేత్రాలలో వేయి వెలుగులు కళ్ళు తెరిచినాయి.

"ఏమండీ? ఎలా ఉంది?" ఆదుర్దాగా ముందుకు వంగి భర్త తల నిమురుతూ అడిగింది.

"అబ్బా, నెప్పి....." అనబోయిన మధుసూదనం, "అహా.... బాగానే ఉంది" అన్నాడు.

"ఒళ్ళంతా నొప్పులుగా ఉందా?" చేతులు తడువుతూ అడిగింది.

"ఏమీలేదు గాని, రాత్రంతా నువ్విలాగే ఉన్నావా?"

"ఊం.... లేదు. బాగానే నిద్రపోయ్యాను." అన్నపూర్ణ నోటి అబద్ధాన్ని కళ్ళు దాచలేకపోతున్నాయి.

"హుం.... పిచ్చిపిల్లా! నాతో అబద్ధమెందుకు?" మధు నీరసంగా నవ్వేడు.

అన్నపూర్ణ మాట్లాడలేదు.

"పూర్ణా, నీవే లేకపోతే నేను......"

"ష్...." మాట పూర్తి కాకుండానే అన్నపూర్ణ చెయ్యి అడ్డుపడింది.

"ఫ్రాక్చర్ సీరియస్‌గా అయిందా?"

"లేదు. త్వరలోనే తగ్గిపోతుందన్నారు, డాక్టర్."

"నువ్వు చెప్పవ్—నాకు తెలుసు. పోనీ, నువ్వైనా చెప్పవోయ్, గోపీ!" అన్నాడు అప్పుడే లోపలికి వస్తున్న గోపిని చూసి.

అన్నపూర్ణ కళ్ళతోనే గోపితో మాట్లాడింది.

"లేదోయ్! 'అట్టే పెద్ద దెబ్బకాదు. త్వరలోనే తగ్గిపోతుం'దన్నాడు."

"అన్నాచెల్లెళ్ళిద్దరూ ఇద్దరే. తోడు దొంగలు." పేలవంగా నవ్వేడు.

"లేదండీ. నిజం!"

"అందులో నిజం లేదంటావ్! ఒప్పుకుంటాను."

"కాదు. మీకు తప్పక త్వరలో నయమవుతుంది."

"అందులో మా చెల్లాయి సేవల్లో నీవు కోలుకోవడం ఎంతసేపు?"

"నా ప్రాణం నా దగ్గరుండగా నాకేం భయం?" అన్నపూర్ణ చెయ్యి తన గుండెల మీదుంచుకుని— తన చేత్తో కప్పుతూ అన్నాడు మధుసూదనం.

'పరమాత్మా! నా జీవితాంతమూ ఈ శ్రీరామరక్ష ఇలాగే ఉండనీయ్!' మనసులోనే పరంజ్యోతికి ప్రణమిల్లింది అన్నపూర్ణ.

• • •

అన్నపూర్ణ మధుసూదనం పని చేస్తున్న కంపెనీలోనే ఒక ఉద్యోగంలో చేరింది. తెల్లవారు ఝామున లేచి, పనీ అదీ ముగించుకొని, తను ఇంత తిని, మధుసూదనానికి కారియర్‌లో పెట్టుకొని, ఎనిమిది గంటల కల్లా బయలుదేరేది. ఆస్పత్రిలో అతనికి భోజనం పెట్టి, కొంచెం సేపు పిచ్చాపాటీ మాట్లాడి ఆఫీసుకు వెళ్ళేది. తిరిగి వచ్చి త్వరత్వరగా వంటా అంతా ముగించి కారియర్ తీసుకుని హాస్పిటల్‌కు వెళ్ళేది. అక్కడ భర్తకు భోజనం పెట్టి, కబుర్లు చెప్పి రాత్రి పది గంటలకు ఇల్లు చేరేది.

మధు ఆస్పత్రిలో ఉన్న నాలుగు నెలలూ ఇది అన్నపూర్ణ దినచర్య.

• • •

మధు డిస్చార్జి అయ్యేరోజు—

"అదుగో, వస్తోంది! మాంచాలకు తోబుట్టువు!" అన్నాడు డాక్టర్ రావ్ బెడ్‌కు చేరగిలబడి పెర్రీమాసన్ చదువుతూన్న మధుతో రూమ్‌లో ప్రవేశిస్తున్న అన్నపూర్ణను చూసి.

"నమస్కారం, డాక్టర్ గారూ!" అన్నపూర్ణ రెండు చేతులూ జోడించి అన్నది, ఉదయ కాంతిలో కళ్ళలో ఆనందం తొణికిసలాడుతూండగా.

"నమస్తే! సారీ— పెద్దలు పిన్నలకు నమస్కరించగూడదుట! పుత్రపౌత్రాభివృద్ధిరస్తు అంటాను."

"అంత శాపం వద్దు, డాక్టర్ గారూ!" నలుగురూ నవ్వేరు.

లాంఛనాలు పూర్తయ్యేక, డిస్చార్జి సర్టిఫికెట్ తీసుకుని, డాక్టరుకూ, స్టాఫ్‌కూ వందనాలర్పిస్తూ బయల్దేరారు గోపి, మధు, అన్నపూర్ణలు.

"మీ ఋణం తీర్చుకోలేను, డాక్టర్! నా ప్రాణాన్నీ, కాలునూ రెంటినీ కాపాడారు. థాంక్యూ వెరీమచ్, డాక్టర్!"

"నో...నో! అందుకు నేను తగనయ్యా! నాదేం లేదు. సుఖదుఃఖాల్లో, కలిమిలేముల్లో, సర్వకాల సర్వావస్థల్లో నీ సహధర్మచారిణిగా ఉండి అన్నిట్లోనూ



సిగ్గు

చిత్రం— గోలి నాగేశ్వరరావు (హైదరాబాదు)

పాలుపంచుకుంటానని అగ్నిసాక్షిగా చేసిన ప్రమాణాన్ని అక్షరాలా ఆచరించి, నీ ప్రాణదానం చేసిన వ్యక్తి మరొకరు. తనకు సహాయపడ గలిగినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఆ వ్యక్తి మరెవరో కాదు. నీ నామార్ధమే!"

భుజంమీద భర్త ఎడం చెయ్యివేసి నడిపిస్తూన్న అన్నపూర్ణ— సిగ్గుతో, ఆనందంతో— నిలువెల్లా రాగ రంజిత అయింది. మరొక్కసారి డాక్టర్‌కు కృతజ్ఞత తెలిపి టాక్సీ దగ్గరికి నడిచేరు.

• • •

"ఇదేమిటి, పూర్ణా!" వెనక సీట్లో కూర్చున్న మధు, అన్నపూర్ణ మెడలో కొత్త పసుపుకొమ్ము చూచి అన్నాడు.

"అసలుది ఏడుకొండలవాడి కిచ్చానుగా? నా భాగ్యం చాలు" అన్నది పూర్ణ పమిట భుజం చుట్టూ లాక్కుంటూ తృప్తిగా. ★